# దేవుడు అబ్రాహాముకిచ్చిన వాగ్దానములు క్రీస్తునందు అమలగుచూ ఉన్నవి

## God's Promises to Abraham Are Being Validated in Christ

**పాఠ్యోద్దేశము:** దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలును గుర్తించుట ద్వారా భౌతిక ఇశ్రాయేలు పట్ల దేవుని మాట తప్పిపోలేదని తెలియజేయుట.

**లేఖనము :** రోమా 9:1-16.

### ఉపోద్ఘాతము

ఒక పత్రికను చదవడానికి బైబిలు వ్యాఖ్యాన పద్ధతిలో ఉన్న ఒక విధానము ఏమిటంటే ఆ పత్రిక గ్రహీతలు ఏమి ఎరిగియున్నారో తెలుసుకోవడమే. రోమా పత్రిక గ్రహీతలకు పాతనిబంధనను గూర్చిన మంచి క్రియా పూర్వకమైన తెలివి ఉన్నది; కాబట్టి, మనకు కూడా అదే సమాచారం అవసరమైయున్నది. ఆదాము హవ్వల పతనముతో దేవుని ముఖ్య కదలికలను అన్యులు బాగుగా ఎరిగియున్నారు. వారు మారుమనస్సు పొందడానికి మునుపు వారికి బోధింపబడిన సువార్తలో ఇది ఒక భాగము.

మానవాళిని సృజించడానికై ఉన్న దేవుని ఉద్దేశాన్ని అర్థం చేసుకొను నిమిత్తం వారికేమి జ్ఞాపకం లేదో, పౌలు వాటిని వారికి జ్ఞాపకం చేస్తున్నాడు. ఉదాహరణకు, మానవాళి సృష్టి కొరకైన దేవుని అనాది సంకల్పాన్ని అతడు వారికి జ్ఞాపకం చేసాడు (రోమా 8:28-30). ఆదాములో జరిగిన తప్పును వారు తెలుసుకొన్నారు లేదా వారికి తెలియజేయబడింది. ప్రజలందరూ మంచి చెడ్డల తెలివిని కలిగియుండుట వలన కలిగే పాపమరణముల సమస్యలను గూర్చి దేవుడు ఏమి చేసాడో వారికి తెలుసు. ప్రజలందరికొరకు దేవుడు అబ్రాహాము కిచ్చిన వాగ్దానములను గూర్చి వారికి తెలుసు. దేవుని నీతి దానము కొరకు తమ విశ్వాసం జోడించబడినప్పుడు కలిగే దేవుని కృపను గూర్చి వారికి తెలుసు. మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రమును గూర్చియు మరియు పాపులకు ఫలితంగా కలిగే శిక్షావిధిని గూర్చియు వారికి తెలుసు.

ఉపోద్ఘాతమందున్న సంక్షిప్తవర్ణనలో చెప్పబడిన విశేషాంశములు నాల్గవ భాగపు పాఠములలో ఉపయోగించబడ్డాయి. ఈ పాఠంలో ఒక ఉద్దేశము ఏమిటంటే ఈ పాఠ్యోద్దేశం నెరవేరునట్లు ఈ పత్రిక గ్రహీతలు ఏమి ఎరిగియున్నారో ఈ పత్రికను చదివేవారు తెలుసుకొనునట్లు సహాయం చేయడమే. 4వ భాగపు పాఠములన్నియు తొమ్మిదవ అధ్యాయము నుండి పదకొండవ అధ్యాయము వరకు ఉన్న గ్రంథకర్త శైలిని అనుసరించడానికి రూపొందింపబడ్డాయి. క్రైస్తవుల కొరకు పౌలు తెలియజేసిన వేదాంతము (theology), నీతిశాస్త్రము (ethics) మరియు వాటి సాధకముల అన్వయింపు రోమా పత్రికలో చేర్చబడినది.

పౌలు వ్రాసిన దానంతటిని గూర్చి రోమా క్రైస్తవులకు "స్పష్టమైన చిత్రం" ఉందని చెప్పడం కాదు; లేదంటే, అంత అద్భుతమైన మరియు శక్తివంతమైన వివరణలను అతడు ఉపయోగించి ఉండేవాడు కాదు. దేవుని గూర్చి మరియు మానవాళి కొరకైన ఆయన ఉద్దేశాలను గూర్చి పౌలు తెలియజేసిన విస్తార విషయాలు అతడు అన్వయించాలనుకొన్న వాటికి అవసరమైయుండి యుండవచ్చు. ఇప్పుడు ఇక్కడ భూమి మీద దేవుని రాజ్యమందున్న నాగరికతల సంఘర్షణకై అవకాశమున్న పరిస్థితికి ఈ గొప్ప సంగతులను అన్వయించునట్లు స్పష్టం చేయటమే పౌలు ఉద్దేశము. సంఘ సహోదరత్వములో యూదుడు మరియు అన్యుని మధ్యనే సంఘర్షణ ఉండెను.

*దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు కాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది.* *రోమా 14:17.*

### పాఠము

కాలారంభము నుండి అబ్రాహాము వరకు దేవుని విశిష్టమైన చర్యలను మనం గమనిద్దాం. దేవుడు అబ్రాహాము పట్ల చేసిన గొప్ప చర్య నాలుగు వేల సంవత్సరాలకు పైగా మానవాళి చరిత్రపై ప్రభావాన్ని చూపింది. దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానాలు యూదుడు / అన్యుడు అనే ఎడబాటును అభివృద్ధి చేసింది (ఎఫెసీ. 2:11-13). దేవుడు ఈ వేరు చేయడాన్ని ఎందుకు జరిగించాడో మనం అర్థం చేసుకోవాలి. "దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును" అనేది విశ్వాసులను అవిశ్వాసుల నుండి వివిధ రీతులలో దేవుడు వేరు చేయడానికి ఉపయోగించిన చర్యలన్నిటికి ఒక చక్కటి వివరణ (1 కొరింథీ. 15:33).

కాలమునందు దేవుని గొప్ప చర్యలను అర్థం చేసుకోవడానికి దేవుడు మానవాళిని ఎందుకు సృజించాడో మనం మొదట పరిగణించాలి. దేవుడు లోకాన్ని సృజించడానికి ముందు ఆయన మనస్సులో ఏమున్నది? సృష్టికి ముందు దేవుని రహస్య జ్ఞానమును అంటే దేవుని మనస్సును బయలుపరచు లేఖనములు అనేకమైనవి ఉన్నాయి. రోమా 8:28-30; ఎఫెసీ. 1:3-6; 1 కొరింథీ. 2:7; తీతు 1:1,2; 2 తిమోతి 1:9 చూడుము. దయచేసి 1వ భాగములో ఉన్న 1, 2 & 5వ పాఠములను తిరిగి పరిశీలించుము.

తర్వాత ఆదామును గూర్చి ఈ వరుస నుండి మన పాఠాలను పునర్విమర్శన చేయవలసి యున్నది: ఆదాము రాబోవు వానిగా ఎలా గురుతైయున్నాడు. ఆదాము ద్వారా లోకంలోనికి పాపము మరియు మరణము ఎలా వచ్చాయి. మనుష్యులందరికీ మరణము ఎందుకని సంప్రాప్తించెను? ఎందుకంటే అందరూ పాపం చేసారు. రోమా 5:12-14 చూడుము. 1వ భాగము, 3 మరియు 4 పాఠాలను తిరిగి పరిశీలించుము.

నోవహు దినములలో వేరుపరచు సూత్రమును తేటగా స్థాపించిన ఆసక్తిదాయక మైన చర్యను దేవుడు చేసాడు. ఆ సమయంలో దేవుని జీవనియమమునకు సంబంధించి చాలా మంది ప్రజలు వ్యతిరేకులై నియమములను పాటించనివారుగా ఉండిరి. తత్ఫలితంగా, వారు పశ్చాత్తాపము పొందుదురన్న ఆశ దేవునికి లేదు. వారి స్థితి ఆయనను భయంకరంగా బాధించినది; అయిననూ, వారు విశ్వాసమును అభివృద్ధి చేసుకొని పశ్చాత్తాపపడకుండా ఉన్నట్లయితే వారి గతి వారి చేతుల్లోనే ఉంటుంది. ఎనిమిది మందిని తప్ప ప్రజలందరిని ముంచివేయుటను బట్టి విశ్వాసులకు మరియు అవిశ్వాసులకు మధ్య దేవుడు ఒక విభజనను చేసాడు. నోవహు దేవుని దృష్టిలో నీతిమంతుడైయుండెను ఎందుకంటే అతడు దేవునియందలి విశ్వాసము చేతను జీవనియమము చేతను జీవించాడు. దయచేసి ఆది. 6:1-14 చదువుము. ఆ సమయము నందు "విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడుట" అను కృపా సిద్ధాంతము అమలులో ఉండెనని మనకర్థమ గుచున్నది (హెబ్రీ. 11:7).

ఓడలో నుండి బయటికి వచ్చిన ఆ ఎనిమిది మంది వ్యక్తులే భూమిని జనాభాతో నింపారు (ఆది. 11:8,9). కొన్ని శతాబ్దాల తర్వాత నోవహు దినములలోవలెనె అదే పరిస్థితి కలిగెను. అయితే ఇది అబ్రాహాము దినములలో జరిగింది. తిరిగి మరలా ప్రభువు అనీతిమంతుల మధ్య మరియు నీతిమంతుల మధ్య ఒక విభజనను చేసాడు. ఈ సారి ఆయన ఒక విభిన్నమైన పద్ధతిని వాడెను.

దేవుడు అబ్రాహాముకు ప్రత్యేకమైన వాగ్దానములను చేసాడు ఎందుకంటే అతడు దేవుని జీవనియమమందున్న విశ్వాసములోను మరియు ఆయన నీతియందున్న విశ్వాసములోను నడిచాడు (ఆది. 15:6; 26:5). ఆయన అబ్రాహాముతో ఇలా అన్నాడు, "నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను; నిన్ను దూషించువాని శపించెదను; భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదించబడును" (ఆది. 12:3). ప్రస్తుతం పాలస్తీనా మరియు ఇశ్రాయేలు అని పిలువబడుచున్న భూభాగమును దేవుడు అబ్రాహాముకిచ్చెను (ఆది. 13:14-18; 15:7, 18-21). భూమి మీద దేవుని రాజు మరియు యాజకుడైన మెల్కీసెదెకు అబ్రాహామును దీవించాడు (ఆది. 14:18-20). దేవుడు అబ్రాహాము సంతతిని వృద్ధిచేసి, "వాగ్దాన సంబంధ సంతతి" అయిన వీరికి ప్రత్యేక భద్రతను ఇచ్చాడు (ఆది. 22:15-18; 24:6,7; రోమా 9:6-16).

ఇదే ఇశ్రాయేలు జాతి యొక్క ఆరంభమైయున్నది. అబ్రాహాము గాని అతని సంతతిగాని కొంత సమయం తర్వాత వరకు యూదులని పిలువబడక పోయిన ప్పటికిని, అబ్రాహాము మొట్ట మొదటి యూదుడు. ముందు చెప్పబడిన వాక్య భాగాలలో ఉన్న దేవుని చర్యలను గూర్చి రోమా సంఘసభ్యులు ఎరిగియున్నవారని తెలుస్తుంది. ప్రతిఫలంగా, రోమా పత్రికను చదివే క్రైస్తవులు మరియు ఇతరులు ఈ పత్రికను సరిగా చదివి సరిగా వాఖ్యానించునట్లు ఈ సంగతులను తెలుసుకోవలసివుంది. కాని ఈ పాత నిబంధన వృత్తాంతములను తెలుసుకోవలసిన అవసరత మనకెందుకు?

మనకు ప్రత్యేకమైన ఆసక్తి కలిగించేవి వృత్తాంతములు కావు గాని, ఈ వృత్తాంతములలో దేవుడు నిక్షిప్తపరచిన సంగతులు ఆసక్తిని కలిగిస్తాయి. దేవుడు ఈ వృత్తాంతములలో విశ్వాసము ద్వారా కృపా సిద్ధాంతాన్ని తెలియజేసాడు (ఎఫెసీ. 2:8,9). మనం గ్రహించవలసింది దేవుని వేదాంతము మరియు నీతిశాస్త్రము. నోవహు మరియు అబ్రాహాము విశ్వాసము ద్వారా నడిచారనే వాస్తవాన్ని ఆధారం చేసుకొని దేవుడు వారిరువురికి సమస్తమును ఎలా చేసాడో మనం చూడగలము. ఈ వాస్తవం ఎందుకని చాలా ప్రాముఖ్యమైనది? ఈ సిద్ధాంతములలో గనుక మనకు విశ్వాసము న్నట్లయితే క్రైస్తవులైన మనం ఈ సిద్ధాంతాలను అబ్రాహాముతో పాటుగా ఆనందిస్తాం. దయచేసి 2వ భాగము, 8,9 మరియు 10 పాఠాలను పునఃపరిశీలన చేయుము.

"విశ్వాసమనునది నిరీక్షించబడువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" (హెబ్రీ. 11:1). ఇది నిజమైయుండగా విశ్వాసమునకు ముందు జరిగేది ఒకటున్నదని మనకు తెలుసు. ఆ ఒక్కటి ప్రకటింప బడినదే. ప్రకటించబడినదే వినువాని విశ్వాసమునకు కేంద్రబిందువుగా మారుతుంది. అయితే ఇశ్రాయేలీయుల విశ్వాసమునకు కేంద్ర బిందువు ఏమిటి? ఇది మన రోమా పత్రిక అభ్యాసంలోని తొమ్మిదవ అధ్యాయంలో గల పౌలు యొక్క ఉపోద్ఘాత వివరములోనికి మనల్ని తీసుకొని వెళ్తుంది.

తన స్వంత జాతివారైన పౌలు సహోదరులు దత్త పుత్రత్వమును, దైవ మహిమను, నిబంధనలును, ధర్మశాస్త్రమును, అర్చనాచారాదులను మరియు వాగ్దానములను కలిగియుండిరి. వారు అబ్రాహాముతో ప్రారంభింపబడిన పితరులైయున్నారు, మరియు వారి శరీరమును బట్టి క్రీస్తు వీరిలో పుట్టెను (రోమా 9:4,5). పౌలు మొదటి శతాబ్దమందున్న క్రైస్తవులకు వ్రాస్తున్నాడు; అయిననూ, అతడు వ్రాస్తున్నదంతయు అప్పుడు ప్రారంభమైనది కాదు. ఏమైనప్పటికిని, మానవాళికి సంబంధించిన ప్రారంభము సృష్టికి ముందే దేవుని మనస్సులో ఉండెను; అయిననూ, క్రైస్తవుని జీవితం అబ్రాహామునకు బిడ్డగామారడంతో ప్రారంభమగుతుంది. మనం దేవుని పిల్లలుగా మారిన సమయంలోనే ఇది జరిగింది.

*యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తు నందు మీరందరును ఏకముగా ఉన్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు.* *గలతీ. 3:26-29*

చాలా మంది యూదులు నజరేయుడైన యేసును మెస్సీయాగా తృణీకరించారు. వారికి ఒక వేళ విశ్వాసానికి కేంద్ర బిందువు ఏదైనా ఉండి ఉంటే అది నాల్గవ వచనంలో పౌలు పేర్కొనిన వాటిపై ఉంది. వీటిలో కొన్ని ఇప్పటికీ అమలులోఉన్నాయి. ధర్మశాస్త్రము మరియు అర్చనాచారాదులు అనేవి కేవలం రాబోవు వాటి యొక్క గురుతులైయున్నాయి. వారు ఆ సంగతిని మరచిపోయిరి (హెబ్రీ. 9:23). ఈ వాగ్దానములన్నియు భక్తిగల యూదునికి నిజమైన సంగతులు. నేటి ప్రపంచంలో ఉన్న చాలా మంది యూదులకు ఇప్పటికీ ఇది సాధారణ విశ్వాసమైయున్నది. క్రైస్తవ్యాన్ని అవలంబించు ఇతరులనేకమందికి ఇది గొప్ప గందరగోళముగా కూడా ఉన్నది. యూదా - క్రైస్తవ మతం అనే పదము ఈ గందరగోళాన్ని తెలియజేస్తుంది. ఇది బైబిలు పదము కాదు. యూదా కేవలం ఇశ్రాయేలు గోత్రములలో ఒక గోత్రము.

పౌలు ఈ పత్రికను వ్రాసిన సమయంలో రోమా సామ్రాజ్యమంతటా అనేకమంది యూదులు నివసించుచున్నారు. వారి విశ్వాసముయొక్క కేంద్రబిందువు ప్రకృతి జన్మ ద్వారా భౌతిక యెరూషలేము మరియు ఇశ్రాయేలు పట్ల ఉంటుంది (9:8). నజరేయుడైన యేసు "సీయోను రాయి" అనే వాస్తవము పట్ల వారు తొట్రిల్లిరి. దమస్కుకు వెళ్లేదారిలో పౌలుకు యేసు కనబడిన తర్వాత అతడు ఆయన్ని మెస్సీయాగా దృష్టించాడు (అపొ. కార్య. 9:3-6). ప్రతిఫలంగా, అతని యూదా బంధు వర్గంలో అనేకమంది తప్పిపోయారని అతడు తెలుసుకున్నాడు (రోమా 10:1-4). అబ్రాహాము సంతానపు వారు నశించినట్లైయితే దేవుడు అబ్రాహాముకిచ్చినమాట తప్పిపోయినట్లే అని కొంతమంది చెప్పవచ్చు. పరిసయ్యులవంటి వారైన యేసు యొక్క కొంతమంది యూదా శత్రువులు ఈ తప్పుడు భావాన్ని వృద్ధిచేయడానికి సమర్థులు. ధర్మశాస్త్రమును ఆచరిస్తూ సున్నతిని పాటిస్తున్నట్లయితే క్రీస్తును అంగీకరించడం సరియైనదేనని కొంతమంది యూదులు అప్పటికే చెప్పారు (అపొ. కార్య. 15:5; గలతీ.5:1,2).

ఏ సమయమందైనా గాని ఏ పరిస్థితినందైనా గాని దేవుని మాట తప్పిపోయెను అనే ఆలోచనకు ఎవ్వరూ తావివ్వకూడదని పౌలు కోరాడు. కాబట్టి, ఏమి అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నదో దానిని స్పష్టం చేయడానికి పౌలు పయనమయ్యాడు. "అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు; ఇశ్రాయేలు సంబంధులు అందరు ఇశ్రాయేలీయులు కారు." రోమా 9:6. (పౌలు "ఇశ్రాయేలు" అనే పదాన్ని రెండు విధాలుగా వాడెనని గమనించుము).

అయిననూ, దేవుని మాట ఎలా తప్పిపోలేదో ప్రభావవంతంగా చూపడానికి కేవలం మార్గమేమిటంటే ఇశ్రాయేలును సరిగా గుర్తించుట. కాబట్టి, అతడు రెండు సంగతులను కలిపి ఎత్తిచూపాడు. పౌలు పత్రిక రెండవ భాగమైన 9-11 అధ్యాయాలలో ఎక్కువ భాగాన్ని ఈ రెండు సంగతులను స్పష్టం చేయడానికి పౌలు ఇస్తున్న సమాచారం అధిగమిస్తుంది.

ముందుగా చెప్పబడినట్లు, క్రైస్తవులు తమ గుర్తింపును తప్పకుండా అబ్రాహాముతో ప్రారంభించాలి. రక్షింపబడిన ఇశ్రాయేలీయులను గుర్తించు నిమిత్తం ఖచ్చితంగా పౌలు చేసింది ఇదే. "అబ్రాహాము సంతానమైనంత మాత్రము చేత అందరును పిల్లలు కారు" (9:7). ఈ సంగతి నొద్ద "ఏర్పాటును అనుసరించిన దేవుని సంకల్పము" అనే సిద్ధాంతాన్ని పౌలు తెలియజేసాడు (9:11). ఏర్పాటు అనే పదము యొక్క మూల అర్థము "ఎంచి తీసుకొనుట" (pick out). అబ్రాహాము సంతానంలో దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చడానికి ఆయన ఎవర్ని కోరుకున్నాడో వారిని ఎంచి తీసుకొన్నాడు. దేవుడు వాగ్దానములు మరియు నిబంధనలు చేయడానికి కొంతమంది వ్యక్తుల్ని కోరుకుంటాడు. దయచేసి 9:6-16 చదువుము.

దేవుడు కోరుకున్నవారు ఏర్పరచబడినవారుగా గుర్తించబడ్డారు (ఉపోద్ఘాతంలో ఉన్న సంక్షిప్తవర్ణనలో పదకొండవ అధ్యాయము క్రింద - **ఏర్పాటు కీలకమైనది** అనే దానిని చూడుము). గుర్తుంచుకొనుము, దేవుడు సృష్టి పట్ల కలిగియున్న తన ఉద్దేశాన్ని నెరవేర్చడానికి మానవాళితో పాటు ఆయన పని చేస్తున్నాడు. మానవాళి "పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). అందుకే "అందరియెడల కరుణ చూపవలెనని దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించియున్నాడు" (రోమా 11:32. మరియు 9:15). మానవాళి దేవుని మహిమ రాజ్యంలో ఆయన కుమారులుగా నుండుటకై సృజించబడ్డారు (రోమా 8:18, 19). మానవుడు దైవ మహిమ నుండి పతనమయ్యెననే వాస్తవానికి బదులు తన ప్రణాళికను కొనసాగించు ఉద్దేశము కొరకు దేవుడు అబ్రాహామును మొదట ఎన్నుకున్నాడు. అబ్రాహాము సంతతియైన యేసుక్రీస్తు కూడా ఆ ప్రణాళికను పూర్తిచేయడానికి దేవునిచే ఏర్పాటు చేయబడ్డాడు (లూకా 23:35; హెబ్రీ. 2:10). దేవుడు అబ్రాహాము పిల్లలైన ఇస్సాకు యాకోబులను కూడా కోరుకున్నాడు.

వాగ్దాన సంబంధమైన పిల్లలు ఎల్లప్పుడూ దేవుని ఇశ్రాయేలు అని ఇప్పుడు మనకు తెలుసు. దేవుడు ఎన్నుకొని వాగ్దానం చేస్తాడనే సంగతిని సంఘము తెలుసు కోవాలని పౌలు కోరుతున్నాడు. ఇది సంఘ సభ్యులను ఏర్పరచబడినవారుగా గుర్తిస్తుంది. కాబట్టి, "వాగ్దాన సంబంధమైన పిల్లలు"గా కూడా గుర్తిస్తుంది. దేవునికి మనుష్యుని సహాయము అవసరం లేదు లేదా ఆయన ఎన్నడూ మనుష్యుని సహాయాన్ని కోరుకోలేదు (9:16). దేవుడు అబ్రాహాముకు చేసినట్లుగానే ఆయన ఎవరిని కోరుకొనునో వారికి ఆయన వాగ్దానాలు చేస్తాడు. మానవుడు తప్పక తన స్వంత విశ్వాసము ద్వారా దేవుని ఎన్నికను మరియు వాగ్దానములను అంగీకరించాలి; కాబట్టి, ఏర్పరచబడినవారు ఎల్లప్పుడూ వాగ్దాన సంబంధమైన పిల్లలైయున్నారు. "అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు" (9:8).

క్రైస్తవులు సువార్త ద్వారా దేవుని చేత పిలువబడ్డారు. విశ్వాసము చేత సువార్త యందలి వాగ్దానములను అంగీకరించువారు ఏర్పరచబడినవారు (రోమా 8:33; తీతు 1:1; 1 పేతురు 1:2; 2:9). రోమా సంఘము దేవుని ఇశ్రాయేలువారై మరియు నిజమైన సున్నతిని కలిగియున్నవారునైయున్నారు (గలతీ. 6:16; ఫిలిప్పీ. 3:3, 20). వారు రక్షించబడినవారు; కాబట్టి, దేవుని మాట తప్పిపోలేదు. యేసు రక్తము చేత కొనబడిన మరియు బైబిలు విధానపు సంఘ పరిపాలనను అంగీకరించిన క్రీస్తు సంఘములన్నిటికి ఇదే నిజమైన గుర్తింపు (అపొ. కార్య. 20:28; రోమా 16:16; 1 థెస్స. 2:14).

ఇశ్రాయేలుకు దేవుడు చేసిన వాగ్దానమును గూర్చి ఏమిటి? దేవుని మాట తప్పిపోయెనా? దేవుడు అబ్రాహాముకు వాగ్దానములు చేసినప్పుడు తన తోడని ఆయన ప్రమాణము చేసాడు (హెబ్రీ. 6:13-20). ఆయన మాట తప్పిపోయినట్లైతే, ఏదియు నిశ్చయము కాదు. అపొస్తలుడైన పౌలు ఈ అంశాన్ని తీసుకోవడానికి ఇదే కారణం. దేవుని పిల్లల యొక్క సరైన గుర్తింపు మీదనే తన వాదనంతయు ఆధారపడి యుంటుంది. దేవుని మాట తప్పిపోలేదని మరియు అబ్రాహాము కివ్వబడిన వాగ్దానాలు ఎప్పటికీ నిశ్చయమైనవని సంఘానికి అతడు అభయమిస్తున్నాడు.

దేవుని పిల్లలు ఇప్పుడు దేవుని వాగ్దానాలను ఆనందిస్తున్నారు. దేవుని పిల్లలు ఇలా గుర్తించబడ్డారు:

పరిశుద్ధులు.................................................................... రోమా 1:7

వాగ్దాన సంబంధులైన పిల్లలు................................................ రోమా 9:8

కరుణా పాత్ర ఘటములు..................................................... రోమా 9:23

నా ప్రియమైన జనాంగములు................................................. రోమా 9:25

జీవము గల దేవుని కుమారులు............................................... రోమా 9:26

శేషము ............................................................................ రోమా 9:27

ముద్ద మరియు కొమ్మలు ................................................... రోమా 11:16,17

అబ్రాహాము సంతానము .................................................. రోమా 4:13-18

దేవుని రాజ్య పౌరులు ........................................................ రోమా 14:17

క్రీస్తు సంఘ సభ్యులు ......................................................... రోమా 16:16

దేవుని పిల్లల్ని గుర్తించడానికి వాడబడకూడని ఒక పదము ఉన్నది. "అబ్రాహాము శరీర సంబంధమైన సంతతి" అనునది (రోమా 9:7,8). ఇశ్రాయేలు సంతానపు సంఖ్య సముద్రపు ఇసుకవలె ఉండియున్నది గాని రక్షణను ఆనందించినది శేషము మాత్రమే (రోమా 9:27). పౌలు రోమీయులకు వ్రాస్తున్న సమయంలో అతడు ఇలా చెప్ప గలిగాడు, "అప్పటి కాలమందు సయితము కృప యొక్క ఏర్పాటు చొప్పున శేషము మిగిలియున్నది" (రోమా 11:5). ఇది యేసు చేత కట్టబడిన ప్రభువు సంఘమైయున్నది (మత్తయి 16:18). మారు మనస్సునొందినవారు తమ పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మమును పొందిరి మరియు వారు సంఘములో చేర్చబడిరి (అపొ. కార్య. 2:38, 47).

## చర్చ కోసం ప్రశ్నలు

1. రక్షింపబడాలని కోరుకొను ఒక వ్యక్తికి అబ్రాహామును గూర్చి తెలుసుకొనుట ఎందుకు ప్రాముఖ్యమైనది?
2. నోవహు దినములకు మరియు అబ్రాహాము దినములకు మధ్య ఉన్న పోలిక ఏమిటి?
3. పైన ఉన్న సందర్భాలలో పాపుల నుండి నీతిమంతులను వేరు చేయడానికి దేవుడుపయోగించిన పద్ధతి ఏమిటి?
4. "ఇశ్రాయేలు సంబంధులు అందరు ఇశ్రాయేలు కారు" అని పౌలు చెప్పిన ఈ మాటను వివరించుము.
5. నిబంధనలు మరియు వాగ్దానాలు చేయడానికి అబ్రాహాము సంతానములో నుండి కొంతమంది వ్యక్తుల్ని దేవుడు ఎందుకు ఎన్నుకున్నాడో వివరించుము.
6. "ఏర్పాటును అనుసరించిన దేవుని సంకల్పము" అని 9:11లో ఉన్న ఈ వాక్యాన్ని వివరించుము.
7. దేవుని వాగ్దాన నెరవేర్పును కలిగి యుండటానికి అబ్రాహామును అనుమతించిన పరిస్థితులు ఏమిటి?
8. అన్యులకు పైగా, ఇశ్రాయేలు ఆనందించిన ప్రయోజనాలు ఏమిటి?
9. మెస్సీయా ఈ లోకంలోనికి వచ్చిన వంశమును పేర్కొనుము.
10. అవిశ్వాసియైన యూదునికి రెండవ మారు అవకాశం ఇవ్వబడుతుందా?
11. భౌతిక ఇశ్రాయేలు యొక్క ప్రస్తుత పరిస్థితి ఏమిటి?
12. ఇశ్రాయేలు వారంతా ఎప్పుడు రక్షించబడతారు?